క్లుప్తంగా

వన నర్సరీ పరిశీలన

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని వన నర్సరీని ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమానికి 2.20లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గతంలో నాటిన మొక్కల సంరక్షణను ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం గ్రామంలోని పోలింగ్‌బూత్‌లను పరిశీలించారు. ఆయనవెంట ఏపీఓ పి.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి పి.యాదయ్య, సిబ్బంది స్వామి, మహేష్, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : మండలంలోని సాయిగుడెం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్లమాస రమేష్, ఉపాధ్యక్షుడిగా గ్యార సురేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు మల్లేష్, సెక్రటరీగా గజ్జెల శేఖర్, కోశాధికారిగా రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరక్టర్ కట్టెగొమ్ముల విద్యాసాగర్, యువజన అధ్యక్షుడు ఉట్కూరి సురేష్, ప్రభు, ఉపేందర్, మల్లేష్, జ్ఞానేందర్, గ్యార సంపత్, నర్సయ్య, శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా ఆంజనేయులు



నియాయక పత్రం అందుకుంటున్న ఆంజనేయులు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన అంబోజు ఆంజనేయులు బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా నాయకులు జి.సోమనర్సయ్య, బొబ్బల ఇంద్రారెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య, మేడి సాగర్, మద్దెల బాలనర్సయ్య, యాస శ్రీనువాసరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పట్టణ కన్వీనర్‌గా ఎండీ అఫ్రోజ్



వలిగొండ : బీఆర్‌ఎస్ వలిగొండ పట్టణ కన్వీనర్‌గా ఎండీ అఫ్రోజ్ ను నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్రెడ్డికి, ఎంపీటీసీ పల్సం రమేష్‌కు మా జీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, ఐటి పాముల సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం ఎంపీటీసీ రాంపల్లి కృష్ణాగౌడ్‌తో పాటు పలువురు నాయకులు గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గ్రామానికి చెందిన మల్లయ్య, స్వామి, మధు వెంకటేష్ ఉన్నారు.

సీపీఎంకే వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు

భువనగిరిటౌన్ : లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు సీపీఎంకే ఉంటుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో ఆ సంఘం భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరిలో సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సదస్సులో నాయకులు కొండమడుగు నర్సింహా, కొండాపురం యాదగిరి, వల్లంబట్ల శ్రీనివాసరావు, చింతకాయల నరసింహ, బొల్లెపల్లి కిషన్ , కందుకూరు నరసింహ, గుండు లక్ష్మి, కళ్యాణి, స్వరూప, మల్లేష్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

భువనగిరి క్రైమ్ : పట్టణ కేంద్రంలోని నల్లగొండ చౌరస్తా బైపాస్ వద్ద ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు వెంట తీసుకెళ్లొద్దన్నారు.

నిరుపయోగంగా అతిథి గృహం

- భవన నిర్వహణకు నిధుల లేమి
- చెత్తాచెదారంతో నిండిపోయిన పరిసరాలు
- దుమ్ము, ధూళి పట్టి పాడైపోతున్న ఫర్నీచర్
- పట్టించుకోని అధికారులు, పాలకులు



నిరుపయోగంగా ఉన్న అతిథి గృహం



చెత్తాచెదారంతో నిండిపోయిన భవన పరిసరాలు

ఆత్మకూరు(ఎం): మండల పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన అతిథిగృహం నిరుపయోగంగా మారింది. అతిథి గృహం (గెస్ట్‌హౌస్) నిర్వాహణ లేకపోవడంతో భవనం ఆవరణలో కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెద్దవిగా పెరిగి విషసర్పాలకు నిలయంగా మారింది. 2004లో సుమారు రూ.7లక్షలతో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఈ భవనాన్ని అప్పటి జెడ్పీ చైర్మన్ కీత లక్ష్మమ్మ, రామన్నపేట శాసన సభ్యుడు వి. పురుషోత్తమరెడ్డి ప్రారంభించారు. కొన్నేళ్ల వరకు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విశ్రాంతి భవనం ఎంతో ఉపయోగపడింది. గతంలో మండల పరిషత్ నిధులతో భవన నిర్వాహణను నిర్వహించేవారు. ఏడాదిన్నరగా మండల పరిషత్ నుంచి భవన నిర్వహణకు నిధులు మంజూరు కాకపోవడంతో భవనం తాళం కూడా తెరవడం లేదు. దీంతో పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగిపోయాయి. మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుతోంది.

అధ్వానంగా అతిథిగృహం పరిసరాలు..

మండల కేంద్రంలో నిర్మించిన విశ్రాంతి భవనం నిర్వాహణ లేక బూతు బంగ్లాను తలపిస్తోంది. పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగి అధ్వానంగా ఉంది. ఊడ్చేవారూ లేక భవన పరిసరాలు చెత్తా చెదారంతో నిండిపోయాయి. శిథిల భవనంలా మారి లోపలకు అడుగు పెడితే దుర్వాసన వస్తోంది. లక్షలాది రూపాయల ఫర్నీచర్ దుమ్ము, ధూళి పట్టి పాడవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణం అతిథి గృహంలోని కంప, పిచ్చిమొక్కలు తొలగించి వినియోగంలోకి తీసుకు నిరావాలని పలువురు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



మండల కేంద్రంలో నిర్మించిన విశ్రాంతి భవనం అధ్వానంగా మారింది. భవన పరిసరాలు చెత్తా చెదారం, కంపచెట్లతో నిండిపోయాయి. భవన నిర్వాహణకు నిధులు మంజూరు చేసి వినియోగంలోకి తీసుకు నిరావాలని కోరుతున్నాం.

– పి. పూర్ణచందర్‌రాజు, మాజీ జెడ్పీటీసీ

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



విశ్రాంతి భవనం నిర్వాహణకు మండల పరిషత్ వద్ద నిధులు లేవు. విశ్రాంతి భవనం అధ్వానంగా మారడంతో మండల పర్యటకు వచ్చే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విశ్రాంతి తీసుకోవడానికి ఇబ్బందికరంగానే ఉంది. సమస్యను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను.

–ఎండీ నిరంజన్, ఎంపీడీఓ

భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగురవేస్తాం

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గొంగిడి సునీత

బొమ్మలరామారం : భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. కేసీఆర్‌కు పెరుగుతున్న ఆదరణతో బీఆర్‌ఎస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతుందనే దురుద్దేశ్యంతోనే కేసీఆర్ ప్రచారానికి నిషేధం విధించేలా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెడుతారన్నారు. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ మాట్లాడుతు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి తనను గెలిపించాలన్నారు. అనంతరం మండలంలోని నాగినేనిపల్లి, మర్యాల, మేడిపల్లి, ఫక్కీర్ గూడెం, మైలారం,గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి,ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి,పోలగాని వెంకటేష్ గౌడ్, నాయకులు కుషంగల సత్యనారయణ, గూదే బాల్ నర్సింహ్మ, కొండోజు ఆంజనేయులు, కుర్మిండ్ల దామోదర్ గౌడ్, కళ్యాణి పాండు నాయక్,బోనంకూర మల్లేష్, జూపల్లి భరత్,బండి మహేష్ గౌడ్, బీరప్ప, బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

రాజాపేట : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓట్లు దండుకోవడం కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషిచేశారన్నారు. నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్‌కు అధిక మెజార్టీ ఇవ్వాలన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లి తన గెలుపునకు కృషిచేయాలన్నారు. మండల అధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మదర్ డెయిరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, సూదగాని హరిశంకర్ గౌడ్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు భాస్కర్ గౌడ్, తిరుమలేష్, మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, సంతోష్ గౌడ్, కృష్ణ, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

‘చామల’ను అధిక మెజార్టీతో గెలిపించాలి



వలిగొండ: ప్రచార కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు



రామన్నపేట : ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు తడక రమేశ్, గునిగంటి రమేశ్‌గౌడ్, కొయ్యడ శ్రీనుగౌడ్, గునిగంటి వెంకటేశ్, కుక్క కుమార్, కీర్తి సంజీవ, నాగేశ్, సీత సుధాకర్‌రెడ్డి, చెన్నబత్తిని యాదగిరి, సుధాకర్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు. అలాగే జలాల్‌పురం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, నాయకులు గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, నక్క శ్రీనివాస్‌రెడ్డి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బాహదూర్‌పేటలో ఆ పార్టీ జిల్లా నాయకుడు వట్టిపల్లి సిద్దిరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు, సీనియర్ నాయకులు సిద్దులు, సిద్దిమల్లయ్య, జహంగీర్, శివకుమార్, నరేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

రామన్నపేట : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, పట్టణఅధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, ఎంపీటీసీ ఎండీ రెహాన్, వనం హర్షినీచంద్రశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, సాల్వేరు లింగం, ఎండీ అక్రం, బషీరుద్దౌలా, నాజర్, కేశవదాసు వెంకటేశం, గురుకు శివ, ఆముద లక్ష్మన్, కోట సుధాకర్, బట్టె సంతోష్, రిజ్వాన్, బొడ్డు శంకరయ్య, కొమ్ము శేఖర్, ప్రసాద్, లెంకల ప్రవీన్, ఎండీ ఖరీం పాల్గొన్నారు.

వేములకొండలో..

వలిగొండ. : మండలంలోని వేములకొండలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరుపుల వెంకటేశం, ఎస్కే రసూల్ , పులిపలుపుల రాములు, సత్తయ్య, ఏనుగుల నరసింహ,మాడుగుల బిక్షపతి, ఇంజమూరు శ్రీను, కాడిగల రవి, శివయ్య పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం



భువనగిరి రూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు(ఎం) : పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక కావాలంటే భువనగిరి ఎంపీగా సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల భిక్షం, నాయకులు రచ్చ గోవర్ధన్, రాచమల్ల సత్తయ్య పాల్గొన్నారు.

గుండాల : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండీ.ఖలీల్, భిక్షం, రేష్మా, సోమక్క పాల్గొన్నారు.

ఎండీ జహంగీర్‌ను గెలిపించాలి

భూదాన్‌పోచంపల్లి : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం మండలంలోని పెద్దరావులపల్లి, ఇంద్రియాల, రాంలింగంపల్లి, గౌస్‌కొండ, రేవనపల్లి, ముక్తాపూర్, శివారెడ్డిగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, రాంచంద్రారెడ్డి, మధు, యాదగిరి, కృష్ణ, జగన్, సోమయ్య, ము త్యాలు, సాయి పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు అండగా సీపీఎం

భువనగిరి రూరల్ : భూ నిర్వాసితులకు సీపీఎం అండగా నిలుస్తుందని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. మండలంలోని తిమ్మాపురం, వడపర్తి, మన్నెవారిపంపు గ్రామాల్లో గురువారం ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కల్లెం లక్ష్మీనర్సయ్య, వడ్డెపల్లి వెంకటేశ్, కొకుంట్ల కృష్ణ, వడ్డెబోయిన వెంకటేశ్ పాల్గొన్నారు. మండలంలోని చీమలకొండూర్, ముస్త్యాలపల్లి, వీరవెల్లి, చందుపట్ల గ్రామాల్లో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, గందం వెంకటేశ్, కొండ అశోక్, బాలయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో గురువారం ఆ పార్టీ జిల్లా నాయకుడు ఎండీ ఇక్బాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, బడ్డెమాన్ బాలరాజు, హనుమంతు, గణేష్, రవి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి కోరారు. గురువారం మండలంలోని అనాజీపురం, బుజి లాపురం, దాచారం, పొడిచేడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బొల్లు వెంకటనర్సు, కందుకూరి నర్సయ్య, మాంద్ర చంద్రయ్య, వెంకన్న, పరశురాములు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి



విద్యార్థులను సన్మానించిన బీజేపీ నాయకులు

భువనగిరి : విద్యార్థుల లక్ష్యసాధనకు కృషిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. ఇటీవల ప్రకటించిన టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన పట్టణ విద్యార్థులకు గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రతిభ పురస్కారాలను అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి పార్లమెంట్ ప్రభారి పాపారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి వైజయంతి,పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి నర్సింగ్‌రావు, రమేష్, క్రాంతి,రత్నపురం శ్రీశైలం, మల్లికార్జున్, సంతోష్, పట్నం దిలీప్, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధి నరేంద్ర మోదీతోనే సాధ్యం



భూదాన్‌పోచంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



యాదగిరిగుట్ట రూరల్: ప్రచార కరపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్ : ప్రచార కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : దేశాభివృద్ధి నరేంద్ర మోదీతోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి మల్లేశం అన్నారు. గురువారం మండలంలోని జూలూరు, ఇంద్రియాల గ్రామాల్లో బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల పార్టీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గుండ్ల రాజుయాదవ్, బైరు వెంకటేశ్‌గౌడ్, పల్లెకాడి బస్వయ్య, సీత లక్ష్మయ్య, పంతంగి వినయ్‌చారి, మట్ట శంకర్, మహేశ్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహెశ్, నాయకులు నోముల గణేశ్, గంజి బస్వలింగం, తండ రమేశ్, ఏలే శ్రీనివాస్, సీత లక్ష్మణ్, సైదుగాని స్వామి పాల్గొన్నారు.

మోత్కూరు : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, జిల్లా సీనియర్ నాయకుడు గుజ్జ సోమనర్సయ్య, కొణతం నాగార్జున్‌రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, జక్కా మోహన్‌రెడ్డి, ముత్తినేని తిరుమలేష్, వెంకన్న, మరాటి అంజయ్య, విజయ, బీసు మధు, ఎం.యాకేష్, నిలిగొండ మత్స్యగిరి, గొడుగు చంద్రమౌళి, రాము, గంజి రాములు, బత్తుల యాదగిరి పాల్గొన్నారు.

రామన్నపేట : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ కార్యకర్తలు గురువారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు మడూరి ప్రభాకర్‌రావు, వనం అంజయ్య, తాటిపాముల శివక్రిష్ణ, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, తాటిపాముల లింగస్వామి, జంగిలి సత్యనారాయణ, రాజ్‌కుమార్, కొమ్ము యాదయ్య, పున్న రమేష్, ఎన్నం భాస్కర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కల్లెం శ్రీనివాస్ గౌడ్, సంతోష్, కోల విక్రమ్, గుజ్జ శేఖర్, భరత్, విశాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు గురువారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు పిట్టల అశోక్, ఇంజమూరి ప్రభాకర్, పరంకుశం, శ్రీధర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్, వీరారెడ్డిపల్లి, దత్తాయపల్లి, ముల్కలపల్లి, బద్యాతండాల్లో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శత్రునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జక్కుల వెంకటేశం, నాయకులు ఆంజనేయులు, భిక్షపతి, భాస్కర్, పాముల రవి, కానుగంటి భాస్కర్, నర్సింహులు, మోహన్‌నాయక్, నరేంద్రనాయక్, మహేశ్, సతీస్, నాగరాజు, నరేశ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు బూత్‌లలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో పోలింగ్ ఏజెంట్లు, కో-ఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, ఆలె చిరంజీవి, వనం ధనుంజయ్య, ఉబ్బు బుచ్చయ్య, గోశిక పురుషోత్తం,ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, కడారి అయిలయ్య, నల్ల శివప్రసాద్, పాలెం అశోక్, గట్టు మొగిలయ్య, బుడ్డ సురేష్ పలువురు నాయకులు తదతరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

యాదగిరిగుట్ట: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి ప్రెసిడెన్షియల్ సూట్‌లోని ఆడిటోరియంలో ఉపాధ్యాయ ఉద్యమ జాతీయ నేత దాచూరి రామిరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యతోనే విద్యార్థుల్లో సంపూర్ణ వికాసం, సామాజిక, మానసిక, శారీరక అభివృద్ధి జరగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అంతరాలు లేని సమాజానికి అవసరమైన విద్య అందించబడుతుందన్నారు. విద్యార్థుల అభ్యసన సామార్థ్యలను పెంచుకునే అవకాశం కల్పించడానికి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించి, తరగతికి ఉపాధ్యాయుడు ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే. జంగయ్య, చావా రవిలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో దాచూరి రామిరెడ్డి ఎంతో పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు జంగయ్య, రాములు, సీహెచ్ దుర్గ భవాని, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సంపాదకులు పి .మాణిక్ రెడ్డి, కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు వెంకట్, నాగమణి, రాజశేఖర్ రెడ్డి, గాలయ్య, డి.సత్యానంద్, సోమశేఖర్, శాంతి కుమారి, ఆర్. రంజిత్ కుమార్, వై.జ్ఞాన మంజరి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్ గెలుపునకు కృషిచేయాలి



పాటిమట్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

మోత్కూరు : బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపునకు కృషి చేయాలని పలువురు ఆ పార్టీ నాయకులు అన్నారు. గురువారం మోత్కూరు మండలంలోని సదర్శాపురం, పాటిమట్ల గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జంగ శ్రీను, శ్రీను, సోంమల్లు, దొండ నర్సయ్య, మాజీ సర్పంచ్ వర్రె కవితశ్రీనివాస్, గజ్జి మల్లేష్, దబ్బెటి శైలజ, విష్ణుమూర్తి, అనిత, కట్ట ఇంద్రజ్యోతి, మెట్టు జానమ్మ, యాదిరెడ్డి, భిక్షం, వెంకన్న, పాటిమట్ల మాజీ సర్పంచ్ డి.మల్లేష్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ చైర్మన్‌గా కొసునం రాంరెడ్డి



రాంరెడ్డి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో లయన్స్‌క్లబ్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మున్సిపాలిటీ పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన కొసునం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తిరందాసు జగన్నాథం, కోశాధికారిగా ఎండీ.అతహర్‌పాషలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో క్లబ్ సేవలను విస్తరిస్తానన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

గుండాల : మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి వరికుప్పల కృష్ణను గెలిపించాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అయిలమల్లు, గణేష్, దేవరాజు, చెన్నయ్య, గంగాధర్, రాజు, యాదగిరి, పాపయ్య, కె.స్వామి పాల్గొన్నారు.

డీఎఫ్ఓపై మత్స్యకారుల ఫిర్యాదు



ఫిర్యాదు పత్రాన్ని చూపిస్తున్న మత్స్యకార సొసైటీ సభ్యులు

భువనగిరిటౌన్ : వలిగొండ మండలంలోని వేములకొండ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఎన్నికలు నిర్వహించడంలో డీఎఫ్ఓ రాజారాం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆ సొసైటీ సభ్యులు గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నుకోవడం కోసం కోర్టు ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ప్రత్యేక అధికారిగా ఉన్న డీఎఫ్ఓ ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పెద్ద చెరువులో నీటిమట్టం తగ్గుతుందని ఎండవేడికి చేపలు చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అంబటి చిన్న సత్తయ్య, అంబటి జగదీష్, అంబటి యాదయ్య, అంబటి గిరి, శగంటి మత్స్యగిరి, శాగంటి నరసింహ, బోద్రబోయిన నరసింహ, మాటూరి యాదయ్య, మాటూరి నవీన్, సాదుల రామచందర్, సాదుల నరసింహ, బోల నరసింహ, సాదుల వెంకటేష్, సాదుల యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో మంటలు

ఆత్మకూరు(ఎం): ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పంట పొలాల్లో మంటలు వ్యాపించిన ఘటన గురువారం సాయంత్రం మండలంలోని రహీంఖాన్‌పేట జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతులు మల్లెల పర్వతాలు, బూరుగు రమేష్, బండారు నర్సయ్య, శీల చంద్రయ్యకు చెందిన పంట పొలాల్లో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. దీంతో పొలాల్లోని గడ్డి పూర్తిగా దగ్ధమైంది. రైతులకు చెందిన పైప్‌లైన్, వ్యవసాయ స్టార్టర్లు కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందచేయడంతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలార్పారు.